క్లుప్తంగా

వలంటీర్లకు నియామక పత్రాలు



వలంటీర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు అన్నారు. మంగళవారం ఆయన మండల పరిషత్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్‌తో కలిసి నూతనంగా నియమితులైన వలంటీర్లకు నియామకపత్రాలు అందజేశారు.

ఈదురు గాలులకు కూలిన చెట్టు



మెయిన్‌రోడ్డులో కూలిన చెట్టు

కోటవురట్ల: ఈదురు గాలులకు కైలాసపట్నం శివారు మెయిన్‌రోడ్డులో ఎండిపోయిన ఓ చెట్టు కూలిపోయింది. ఎండిన చెట్టుకొమ్మకు పిచ్చిపాదలు అల్లుకుపోవడంతో గాలులకు నేలకూలింది. రోడ్డుకు అడ్డుగా పడిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. కొందరు వ్యక్తులు చెట్టును పక్కకు తొలగించడంతో రాకపోకలు కొనసాగాయి. రహదారుల వెంబడి ఉన్న ఎండిన భారీ వృక్షాలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



బహుమతులతో విజేత విద్యార్థులు

మునగపాక: విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని నాగులాపల్లి సర్పంచ్ జామి చినమ్మలు కోరారు. మ్యాజిక్‌బస్ ఆధ్వర్యంలో మునగపాక, అచ్యుతాపురం,పరవాడ మండలాల పరిధిలోని పిల్లలకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి మంగళవారం బహుమతులు అందజేశారు. చినమ్మలు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కష్టపడి చదువుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందన్నారు. పీఎంసీ చైర్మన్ బాపునాయుడు, వైస్ ఎంపీపీ చిందాడ దేవి, వైస్ చైర్మన్ సూర్య, మ్యాజిక్ బస్ డీపీఎం ఆనందరావు, క్లస్టర్ మేనేజర్ శ్రీ లక్ష్మి, అకడమిక్ ఎడ్యుకేటర్ రేవతి, లైఫ్ స్కిల్ ఎడ్యుకేటర్ సంతోషి, కమ్యూనిటీ కో–ఆర్డినేటర్ సంతోషి పాల్గొన్నారు.

ఎస్ఈజెడ్ కాలనీలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం : స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని ఎస్ఈజెడ్ కాలనీలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 95 మంది రక్తదానం చేశారు. మెరైన్ పోలీస్ ఎస్ఐ కొల్లి రమణ, ఆర్.విజయ్, ఎ.దేముడు పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు నగదు బహుమతులు



శరణ్యకు రూ.10వేలు నగదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాంబిల్లి : పంచదార్ల ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ నాయకులు నగదు బహుమతులు అందజేశారు. మంగళవారం ఇక్కడి పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా టెన్త్ ఫలితాల్లో 553 మార్కులు సాధించిన ఎం.శరణ్యకు రూ.10వేలు, 539 మార్కులు సాధించిన హర్షితకు రూ.5వేలు, 533 మార్కులు సాధించిన వంశీకి రూ.3వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధూళి అమ్మాజీ రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు చందకరాజు, సూరిబాబు, సత్యనారాయణ, చిన్నారావు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర ఫలాలు అందరికీ అందాలి

- ఎమ్మెల్యే గొల్ల బాబూరావు
- ఘనంగా 77వ స్వాతంత్య్ర దిన వేడుకలు
- వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు



కోటవురట్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



టెన్త్‌లో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు నగదు అందిస్తున్న చిక్కాల రామారావు



శ్రీప్రకాష్‌లో ఎన్‌సీసీ విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరిస్తున్న సీఐ అప్పలరాజు



దీక్షా శిబిరం వద్ద జాతీయ పతాకానికి వందనం చేస్తున్న అణుకు గిరిజనులు



బాలికల ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరిస్తున్న బొలిశెట్టి గోవిందరావు



ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



నా భూమి - నా దేశం శిలాఫలకం వద్ద ప్రమాణం చేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట : దేశంలో అందరికీ ఆర్థిక, సామాజిక, రాజకీయ లాభాలు దక్కాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. 77 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ఆవరణలోను, మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పూజ్యా బాపూజీ తో పాటు ఎందరో త్యాగధనులు కృషి ఫలితంగా దేశానికి స్వాతంత్య్రం వచ్చిందన్నారు. 77 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో పేదలు పేదలుగానే వున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో ఆర్థిక అసమానతలను, రుగ్మతలను నిర్మూలించి రాజకీయ వైభోగం అందరికీ దక్కే విధంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం నా భూమి - నా దేశం, నేల తల్లికి నమస్కారం, అమర వీరులకు వందనం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్య్రంలోను, దేశ రక్షణలోను అమర వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమలేశ్వరరావు, సర్పంచ్ గారా ఉష శ్రీ ప్రసాద్, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పార్టీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డి.నానాజీ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు రామకృష్ణ పాల్గొన్నారు. మండలంలో పెంటకోట, , శ్రీరాంపురం గ్రామాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెంటకోట, ఎస్.నర్సాపురం జడ్పీహెచ్ పాఠశాలల్లో 10 వ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన ముగ్గురు విద్యార్థులకు చిక్కాల రామారావు చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు. మంగవరంలో సర్పంచ్ వంగలపూడి సరస్వతీ రామారావు, పాయకరావుపేటలో సర్పంచ్ గారా ఉష శ్రీ ప్రసాద్, కనోన్నా పాఠశాల్లో సీఐ అప్పలరాజు, పీఏసీఎస్‌లో దేవవరపు రాజేష్ ఖన్నా జెండాను ఆవిష్కరించారు. శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెసు పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెండాను ఆవిష్కరించారు. వెంకటనగరం గ్రామంలో 10 వ తరగతిలో ఎక్కువ మార్కులు విద్యార్థులకు మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, సర్పంచ్ వంకా వెంకటరమణ ఆర్థిక సాయం అందించారు. స్వాతంత్య్ర దిన వేడుకలు శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీర్రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాయకరావుపేట సీఐ పి.అప్పలరాజు పాల్గొని జాతీయ పతకాన్ని ఎగురవేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్నప్పటి నుంచే దేశభక్తిని కలిగి ఉండాలని, స్వాతంత్ర ఉద్యమ ఘట్టాలను తెలుసుకుని స్ఫూర్తి పొందాలని అన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భానుమూర్తి పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి

కోటవురట్ల : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, సచివాలయాలు, పార్టీ కార్యాలయాలు, పోలీసు స్టేషన్, కేజీబీవీల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. మండల పరిషత్, తహసీల్దారు కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జాతీయ పతాకాన్ని ఎగరవేసి వందన సమర్పణ చేశారు. మహనీయులు అందించిన స్వాతంత్య్రాన్ని దేశ ప్రజలు సద్వినియోగం చేసుకుని సమాజ శ్రేయస్సుకు మనవంతు పాటుపడాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శిసీతారామరాజు, జెడ్పీటీసీ ఉమాదేవి, ఎంపీపీ అప్పలనాయుడు, సర్పంచ్ అనిల్ కుమార్, ఎంపీటీసీలు సూర్యారావు, రాంబాబు, ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, తహసీల్దారు జానకమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ కొండబాబు, మాజీ జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు రాంబాబురాజు, సిద్దాబత్తుల సత్యనారాయణ, సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: అణుకు గిరిజనులు దీక్షా శిబిరం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. తమ గ్రామానికి రోడ్డు వేయాలని, పాఠశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్లతో గిరిజనులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 40వ రోజుకు చేరింది.

ఎస్.రాయవరం: మండలంలో మువ్వన్నెల జెండా రెప రెపలాడింది. మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి, ఎంపీటీసీ బొలిశెట్టి గోవిందరావు జెండా ఆవిష్కరించారు. సచివాలయం వద్ద సర్పంచ్ భూపతి అప్పారావు జెండా వందనం చేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు , ఎంపీటీసీలు సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు వద్ద జెండా వందనం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్ తదితరు జెండా ఎగుర వేశారు. జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ లోవలక్ష్మి , వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, తహసీల్దార్ కె.విజయ్‌కుమార్,డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

అందరూ అక్షరాస్యులు కావాలి

నక్కపల్లి: జెండా పండగ సందర్భంగా మండలంలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం , ఏరియా ఆస్పత్రి, గురుకుల పాఠశాలల వద్ద స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పతాకావిష్కరణ చేశారు. అందరూ అక్షరాస్యులు కావాలని బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన కోసం జగనన్న ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెడుతోందన్నారు. సంక్షేమ ఫలాలు పేదలందరికీ అందినపుడే నిజమైన స్వాతంత్య్రం వచ్చినట్లన్నారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, తహసీల్దార్ అంబేద్కర్, డీటీ నీరజ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో సీతారామరాజు, ఈవోపీఆర్డీ వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు యలమంచి తాతబాబు పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శీరిష, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రత్నకుమారి, జెడ్పీటీసీ కాసులమ్మ, జెండా ఎగురవేశారు.

గ్రామస్వరాజ్యం దిశగా జగనన్న పాలన

స్వాతంత్య్రోద్యమ స్ఫూర్తితో గ్రామ స్వరాజ్యం దిశగా జగనన్న పాలన సాగిస్తున్నారని, ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన నక్కపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద స్వాతంత్య్రదినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నం, జెడ్పీటీసీ కాసులమ్మ, వైస్ ఎంపీపీ నానాజీ, ఈశ్వరరావు, సర్పంచ్‌లు రత్నకుమారి పాల్గొన్నారు.



నక్కపల్లిలో ఎంపీడీవో కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న వీసం



ఎస్.రాయవరంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఉత్తమ సేవలకు పురస్కారాలు



మంత్రి రాజన్నదొర చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న యలమంచిలి రూరల్ స్టేషన్ హోమ్‌గార్డ్ ఆచారి, డిజిటల్ అసిస్టెంట్ సురేష్, ఏవో ప్రసాద్, డ్రైవర్ రాము



ఈవోఆర్డీ సత్యనారాయణ, పీఎల్ పురం కార్యదర్శి మూర్తి



డ్వామా పీడీ సందీప్ నుంచి అవార్డు అందుకుంటున్న ఏపీవో ఎరకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గోవింద్

యలమంచిలి : యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న కె. ఆచారికి మంగళవారం అనకాపల్లి జిల్లా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి పీడిక రాజన్నదొర చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని పొందారు.

కోటవురట్ల: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రతిభావంతులకు ఇచ్చే అవార్డులకు మండలం నుంచి ముగ్గురు వ్యక్తులు ఎంపికయ్యారు. సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ జి.రెడ్డి సురేష్‌నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ అమలకంటి రాజు మంత్రి రాజన్నదొర, జిల్లా కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఉపాధి హామీ పథకంలో వీఆర్పీ గొల్లు అప్పలనాయుడు ప్రాజెక్టు డైరెక్టర్ సందీప్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు.

మునగపాక : మునగపాక మండల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు మంగళవారం ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. ఏపీవో ఎరకయ్య, ఈసీ సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్‌లు దొడ్డి గోవింద, రమేష్ తదితరులు డ్వామా పీడీ సందీప్ నుంచి అవార్డులు అందుకున్నారు.

ఎస్.రాయవరం: మండలంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఎన్‌జీఎస్ ఏపీవో సత్యవతి ఉత్తమ అవార్డులు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ పఠాన్‌శెట్టి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

నక్కపల్లి : మండల వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పీడిక రాజన్న దొర, జిల్లాకలెక్టర్ రవిపటాన్‌శెట్టి చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. 108వాహనంలో డ్రైవర్‌గా పనిచేస్తున్న పెదకాపురాము, ఏరియా ఆస్పత్రిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న ఇమామ్‌లకు ఉత్తమ సేవలకు పురస్కారాలు లభించాయి.

పాయకరావుపేట : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు మండలంలో పలువురు ఉద్యోగులకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి రాజన్నదొర, కలెక్టర్ రవిపటాన్‌శెట్టి, చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ నూకరాజు, ఈవోఆర్డీ సత్యనారాయణ, పీఎల్‌పురం కార్యదర్శి బీఎబీఎల్ మూర్తి, 108 పైలెట్ పి.రాములకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఆకట్టుకున్న చిన్నారుల విన్యాసాలు



ఆకట్టుకున్న విన్యాసాలు

అచ్యుతాపురం(అనకాపల్లి): మండలంలోని పలు పాఠశాలల్లో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

పాఠశాలల్లో ఘనంగా జెండా పండగ

మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్య్ర దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహాలు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ రాంబాబు, కోఆప్షన్ మెంబర్ కుమార్, ఎంపీపీ కోన సంధ్య, లచ్చన్నాయుడు, సర్పంచ్ పైడిరాజు పాల్గొన్నారు.



అచ్యుతాపురం ఏపీ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న జెడ్పీటీసీ రాంబాబు

క్రీడాకారులకు మెమెంటోలు



అచ్యుతాపురం(అనకాపల్లి): బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో భాగంగా ఈ నెల 12, 13వ తేదీల్లో గోపాలపట్నంలో చక్కని ప్రదర్శన కనబరిచిన నునపర్తి క్రీడాకారులకు, కోచ్ రమేష్‌కు మంగళవారం శ్రీరామా బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ చైర్మన్ నగేశ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పదో తరగతి ఫలితాల్లో మెరుగైన మార్కులు సాధించిన జ్యోత్స్నకు మెమెంటో అందజేశారు.

అన్ని రంగాల్లో అగ్రగామిగా భారత్

- విద్య, వైద్య రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి
- యలమంచిలిలో పారిశ్రామికాభివృద్ధి
- యలమంచిలి ఎమ్మెల్యే యు.వి రమణమూర్తిరాజు



యలమంచిలి సర్కిల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సీఐ షేక్ గఫూర్, ఎస్ఐ సన్నిబాబు



యలమంచిలిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి



మునగపాకలో పతాకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



మునగపాక పీఏసీఎస్ వద్ద పతాకావిష్కరణ చేస్తున్న పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు



మునగపాక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్



మునగపాక సంపద తయారీ కేంద్రం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న సర్పంచ్ అప్పారావు



అచ్యుతాపురం శాఖా గ్రంథాలయం వద్ద స్వాతంత్య్ర దిన వేడుకలు



జగ్గన్నపేటలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న సర్పంచ్,తదితరులు

యలమంచిలి : ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాల ఫలితం వల్లే మనకు స్వాతంత్య్రం వచ్చిందని ఎమ్మెల్యే యూ.వి రమణమూర్తిరాజు అన్నారు. మంగళవారం యలమంచిలి పట్టణంలో జరిగిన 77 వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యలమంచిలి వైయస్సార్ సీపీ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం,తహశీల్దారు కార్యాలయం,మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్‌వర్మ,ఎంపీపీ బోదెపు గోవింద్‌తో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రగామిగా నిలిచిందని, విద్య ,వైద్య, వైజ్ఞానిక పరిశ్రమలల్లో అన్ని విధాలుగా ఆరికాభివృద్ధి సాధించామని అన్నారు. అలాగే దేశంలోనే వైద్య రంగంలో మొదటి స్థానంలో ఆంధ్ర రాష్ట్రం అని ఉందని అన్నారు. రూ.40 నుంచి రూ.50కోట్లతో యలమంచిలి పట్టణం, మండలంలో విలేజ్ క్లినిక్‌లు,అర్బన్ క్లినిక్‌లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో స్థానిక పరిశ్రమల్లో 80 వేల మంది ప్రజలు పనిచేస్తున్నారని, త్వరలో ఎన్టీపీసీ పరిశ్రమ ప్రారంభమైతే మరిన్ని ఉద్యోగాలు యువతకు వస్తాయని అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద గాంధీ,అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాల వేసి అంజలి ఘటించారు. మున్సిపల్ కమిషనర్ కె.వీరయ్య, తహశీల్దారు రాణీ అమ్మాజీ, ఎంపీడీవో అప్పలనాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, పట్టణ వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, కొక్కిరాపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు కొండబాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు షేక్ సయ్యిద్ బీబి, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, శానిటరి ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, టీపీవో లక్ష్మి, పాల్గొన్నారు.

సర్కిల్ కార్యాలయంలో...

యలమంచిలి : యలమంచిలి సర్కిల్ పోలీస్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్య్ర దిన వేడుకల్లో సీఐ షేక్ గఫూర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్ఐ సన్నిబాబు పోలీసు సిబ్బంది జాతీయ పతాకానికి వందనం చేసి విద్యార్థులతో దేశ భక్తి గీతాలాపన చేశారు. పట్టణ ఎస్ఐ వెంకట్రావు, ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మునగపాక : మునగపాక మండల పరిషత్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, పోలీసుస్టేషన్‌ల వద్ద ఎమ్మెల్యే రమణమూర్తిరాజుతో పాటు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ జాతీయ జెండాలు ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ జాతీయజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మహాత్మాగాంధీ ఆశయాలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారన్నారు. పార్టీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు బొజా లక్ష్మి శ్రీనివాసరావు, చిందాడ దేవి, ఎంపీటీసీలు రాము, వెంకటలక్ష్మి,గణేష్, యువజన విభాగం మండల అధ్యక్షుడు వినోద్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాండ్రేగుల జగన్ తదితరులు పాల్గొన్నారు.పీఏసీఎస్ కార్యాలయం వద్ద పర్సన్ ఇన్‌చార్జి కోనపల్లి రామ్మోహనరావు, సంపద తయారీ కేంద్రం వద్ద సర్పంచ్ అప్పారావు, పాలకవర్గ సభ్యులు, గ్రామీణ యువజన మందిరం వద్ద మందిర గౌరవ అధ్యక్షుడు సూరిశెట్టి రాము జాతీయ పతాకావిష్కరణలు చేశారు.

రాంబిల్లి: రాంబిల్లి మండల పరిషత్, రెవెన్యూ, ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబు)జాతీయ పతాకావిష్కరణ చేసారు. ముఖ్యమంత్రి జగన్ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం తీసుకు వచ్చారన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ రామకృష్ణ, తహసీల్దార్ భాగ్యవతి, ఎంపీడీవో కొండలరావు పాల్గొన్నారు. స్వాతంత్య్ర యోధుల గ్రామమైన దిమిలిల మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, వైస్ ఎంపీపీ కొట్టాపు లక్ష్మి వడ్డికాసులు, సర్పంచ్ బంగారు చిలుకు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ తదితరులు పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని అచ్యుతాపురం ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాల పరిధిలో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు (కన్నబాబు) జెండా ఆవిష్కరణ చేశారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, ఎంపీడీవో విజయలక్ష్మి, జెడ్పీటీసీ లాలం రాంబాబు, కోఆప్షన్ సభ్యుడు కుమార్, ఎంపీపీ కోన సంధ్య, లాలం శ్రీను, పిన్నమరాజు వాసు, రాజన విజయ్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయంలో

మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయం వద్ద సర్పంచ్ కె.విమలానాయుడు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. గ్రంథాలయాధికారి కోటేశ్వరరావు పాల్గొన్నారు. అచ్యుతాపురం మండలంలోని అన్ని పంచాయతీల్లో స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా జరిగాయి.

అచ్యుతాపురం పోలీస్ స్టేషన్‌లో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో సీఐ మురళీ రావు జెండా ఆవిష్కరణ చేశారు. ఎస్ఐ సన్యాసినాయుడు,పోలీస్ సిబ్బంది, అచ్యుతా విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.



రాంబిల్లిలో పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు



అభివాదం చేస్తున్న అచ్యుతాపురం సీఐ మురళీరావు, ఎస్ఐ సన్యాసినాయుడు

జోరుగా ఉప ఎన్నిక ప్రచారం

ఎస్.రాయవరం: మండలంలో కొరుప్రోలు ఉప ఎన్నిక ప్రచారం జోరందుకుంది. వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి పోలవరపు హేమ, టీడీపీ బలపరచిన అభ్యర్థి కర్రి సూరివేణిలు ప్రచారం చేస్తున్నారు ఈ నెల 19 న ఉప ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయడంతో నాయకులు, ప్రచార రథాలతో గ్రామంలో హోరెత్తిస్తున్నారు.